చూద్దాంలే, ఎవరు చూస్తున్నారు, ఎవరు వింటున్నారు...ఇలా నిర్లక్ష్యంగా అవ్వటం మంచిది కాదు మరియు ఆందోళన పడటం కూడా మంచిది కాదు. అందువలన సమానత ద్వారా బాబా యొక్క అశీర్వాదాలను, వరదానాలను అనుభవం చేసుకోండి. బాబా చేయి నాపై ఉంది అనే అనుభవాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి. తలపై వరదాన హస్తం ఉన్నట్లు ఉన్న చిత్రాన్ని భక్తాత్మలు ఎదురుగా పెట్టుకుంటారు కదా! అలాగే మీరు కూడా నడుస్తూ, తిరుగుతూ బుద్ధిలో ఈ అనుభవం యొక్క చిత్రాన్ని స్మృతిలో ఉంచుకోండి. అర్థమైందా? చాలా పురుషార్థం చేసారు, ఇప్పుడు వరదానాలతో పాలింపబడుతూ ఎగురుతూ ఉండండి. బాబాని జ్ఞానదాతగా, విధాతగా అయితే అనుభవం చేసుకున్నారు ఇప్పుడు వరదాతగా అనుభవం చేసుకోండి.

సదా ప్రతి అడుగులో బాబాని అనుసరించేవారికి, సదా స్వయాన్ని వరదాత యొక్క వరదాని **శ్రేష్ఠాత్మగా అనుభవం చేసుకునేవారికి, సదా ప్రతి అడుగు సహజంగా దాటేవారికి, సదా వరదానాలన్నింటినీ సమయానికి కార్యంలో ఉపయోగించేవారికి, ఇలా బాబా సమానంగా అయ్యే శ్రేష్ఠాత్మలకు వరదాత రూపంలో బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## డబల్‌విదేశీ బ్రాహ్మణపిల్లల యొక్క విశేషతలు.....28-2-88

**స్వచ్ఛమైన హృదయం కలిగిన డబల్ విదేశీ పిల్లలకు దివ్యగుణాల ధారణ యొక్క విధి చెప్తూ బాప్‌దాదా అన్నారు :-**

ఈరోజు భాగ్యవిధాత బాప్‌దాదా తన శ్రేష్ఠ భాగ్యవంతులైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క భాగ్యం శ్రేష్ఠమైనదే కానీ నెంబర్‌వారీ. ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి మనస్సు యొక్క ఉత్సాహ, ఉల్లాసాలతో కూడిన ధృఢసంకల్పాన్ని వింటున్నారు. సంకల్పం ద్వారా అందరు ఏదైతే ఆత్మిక సంభాషణ చేసారో అది మీరు సంకల్పం చేయగానే బాప్‌దాదా దగ్గరికి చేరిపోయింది. సంకల్పశక్తి వాచాశక్తి కంటే అతి సూక్ష్మం అయిన కారణంగా చాలా తీవ్రవేగంతో పనిచేస్తుంది మరియు చేరుతుంది కూడా! ఆత్మికసంభాషణ యొక్క భాష అంటే సంకల్ప భాష. వైజ్ఞానికులు ధ్వనిని గ్రహిస్తున్నారు కానీ సంకల్పాన్ని గ్రహించేటందుకు సూక్ష్మ సాధనం కావాలి. బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క సంకల్పభాషను సదా వింటూ ఉంటారు అంటే సంకల్పాన్ని గ్రహిస్తారు. దీని కొరకు బుద్ధి అతి సూక్ష్మంగా, స్వచ్ఛంగా మరియు స్పష్టంగా తప్పక ఉండాలి. అప్పుడే బాబాతో చేసిన ఆత్మికసంభాషణకు జవాబుని అర్థం చేసుకోగలరు.

బాప్‌దాదా దగ్గరికి అందరి సంతుష్టత యొక్క, సదా సంతోషంగా ఉండాలని, నిర్విఘ్నంగా ఉండాలని మరియు సదా బాబా సమానంగా అవ్వాలనే శ్రేష్ఠసంకల్పం చేరుకుంది మరియు ధృఢసంకల్పం ద్వారా సదా సఫలత పొందాలని పిల్లలకు బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకంటే ఎక్కడ ధృఢత ఉంటుందో అక్కడ సఫలత ఉండనే ఉంటుంది ఇదే శ్రేష్ఠభాగ్యవంతులుగా అయిన దానికి గుర్తు. సదా ధృఢత, శ్రేష్ఠత ఉండాలి, సంకల్పంలో కూడా బలహీనత ఉండకూడదు దీనినే శ్రేష్ఠత అని అంటారు. పిల్లల విశాలహృదయం చూసి పిల్లలకు సదా విశాలహృదయులు,

Created by Universal Document Converter

విశాలబుద్ధి, విశాలసేవ మరియు విశాల సంస్కారాలు – ఇలా సదా విశాలభవ! అనే వరదానం వరదాత అయిన బాబా ఇస్తున్నారు. విశాలహృదయం అంటే బేహద్ స్మృతిస్వరూపం. ప్రతి విషయంలో బేహద్ అంటే విశాలం. ఎక్కడ బేహద్ ఉంటుందో అక్కడ ఏవిధమైన హద్దు తన వైపు ఆకర్షితం చేయదు. దీనినే బాబా సమానమైన కర్మాతీత ఫరిస్తా జీవితం అని అంటారు. కర్మాతీతం అంటే అర్ధమే – అన్ని రకాలైన హద్దు యొక్క స్వభావ, సంస్కారాలకు అతీతం. హద్దు అనేది బంధన, బేహద్ అనేది నిర్బంధన. సదా ఈ విధి ద్వారా సిద్ధిని పొందుతారు. అందరు స్వయంతో ఏదైతే సంకల్పం చేసారో అది సదా అమరంగా, స్థిరంగా, అఖండంగా అంటే ఖండితం కాకుండా ఉండేవిధంగా చేశారు కదా!. మధువనం యొక్క పరిధి వరకే సంకల్పం చేయలేదు కదా? సదా ఉంటుంది కదా?

మురళీలైతే చాలా విన్నారు. ఇప్పుడు ఏది విన్నారో అది చేయాలి. ఎందుకంటే ఈ సాకారసృష్టిలో సంకల్పం, మాట మరియు కర్మ మూడింటికీ గొప్పతనం ఉంది మరియు మూడింటిలో మహానత ఉండాలి దీనినే సంపన్నస్థితి అని అంటారు. ఈ సాకార సృష్టిలో మూడింటిలో పూర్తి మార్కులు తీసుకోవటం చాలా అవసరం. ఒకవేళ ఎవరైనా నా సంకల్పమైతే చాలా శ్రేష్టంగా ఉంది కానీ కర్మ మరియు మాటలో తేడా కనిపిస్తుంది అంటే ఎవరైనా ఒప్పుకుంటారా? ఎందుకంటే సంకల్పానికి స్థూల అద్దం – మాట మరియు కర్మ. శ్రేష్టసంకల్పం ఉన్నవారి మాట స్వతహాగానే శ్రేష్టంగా ఉంటుంది. అందువలన మూడు విశేషతలు కలిగి ఉండటమే నెంబర్‌వన్‌గా అవ్వటం.

బాప్‌దాదా డబల్‌విదేశీ పిల్లలను చూసి పిల్లల విశేషత గురించి సదా సంతోషిస్తారు. ఆ విశేషత ఏమిటి? ఎలా అయితే బ్రహ్మాబాబా యొక్క శ్రేష్ట సంకల్పం ద్వారా లేదా శ్రేష్ట సంకల్పం యొక్క ఆహ్వానం ద్వారా దివ్యజన్మను పొందారో అదేవిధంగా శ్రేష్ట సంకల్పం యొక్క విశేష రచన అయిన కారణంగా తమ సంకల్పాలను శ్రేష్టంగా చేసుకునే విశేష ధ్యాసలో ఉంటారు. సంకల్పంపై ధ్యాస ఉన్న కారణంగా ఏ రకమైన సూక్ష్మ మాయా యుద్ధాన్ని అయినా త్వరగా తెలుసుకుంటున్నారు కూడా మరియు పరివర్తన చేసుకోవడానికి లేదా విజయీగా అవ్వటానికి పురుషార్ధం చేసి దానిని త్వరగా సమాప్తి చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. సంకల్పశక్తిని సదా శుద్ధంగా చేసుకోవాలనే ధ్యాస బావుంటుంది. స్వయాన్ని పరిశీలించుకునే అభ్యాసం బావుంటుంది. సూక్ష్మ పరిశీలన ఉన్న కారణంగా చిన్న పొరపాటుని కూడా అనుభవం చేసుకుని బాబా ముందు, నిమిత్తంగా అయిన పిల్లల ముందు పెట్టడంలో స్వచ్ఛమైన హృదయంతో ఉంటారు. అందువలన ఈ విధి ద్వారా బుద్ధిలో చెత్త ప్రోగవ్వదు. ఎక్కువమంది స్వచ్ఛమైన హృదయంతో మాట్లాడడానికి సంకోచించరు. అందువలన ఎక్కడ స్వచ్ఛత ఉంటుందో అక్కడ దైవీగుణాలు సహజంగానే ధారణ అవుతాయి. దివ్యగుణాల ధారణ అంటే దివ్యగుణాలను ఆహ్వానించే విధి – స్వచ్ఛత. భక్తిలో కూడా లక్ష్మీదేవిని లేదా ఏ దేవిని అహ్వానిస్తున్నప్పుడు అయినా ఆహ్వానించే విధిగా స్వచ్ఛతనే పాటిస్తారు. కనుక స్వచ్ఛత యొక్క శ్రేష్ట స్వభావం దైవీ స్వభావాన్ని స్వతహాగానే ఆహ్వానిస్తుంది. ఈ విశేషత ఎక్కువగా డబల్‌విదేశీ పిల్లలలో ఉంది. అందువలన తీవ్రవేగంతో ముందుకు వెళ్ళే స్వర్ణిమ అవకాశం డ్రామానుసారం లభించింది. వీరినే లాస్ట్ సో ఫాస్ట్ అని అంటారు. విశేషంగా మొదటగా వెళ్ళే విశేషత డ్రామానుసారం లభించింది. ఈ విశేషతను సదా స్మృతిలో ఉంచుకుని లాభం పొందండి. వచ్చింది, స్పష్టం చేసుకున్నారు మరియు వెళ్ళిపోయారు దీనినే పర్వతాన్ని [illegible] చేసుకోవటం

Created by Universal Document Converter

అని అంటారు. దూది సెకనులో ఎగిరిపోతుంది కదా! మరియు పర్వతానికి ఎంత సమయం పడుతుంది? స్పష్టం చేసుకున్నారు, బాబా ముందు పెట్టారు మరియు స్వచ్ఛత యొక్క విధి ద్వారా ఫరిస్తా అయ్యి ఎగిరిపోయారు, చివర వచ్చినా తీవ్రవేగంతో ఎగిరిపోవటం అని దీనినే అంటారు. డ్రామానుసారం ఈ విశేషత లభించే ఉంది. బాప్‌దాదా చూస్తున్నారు కూడా - కొంతమంది పిల్లలు పరిశీలన కూడా చేసుకుంటున్నారు మరియు తమని తాము పరివర్తన కూడా చేసుకుంటూ ఉంటున్నారు ఎందుకంటే మేము విజయీగా అవ్వవల్సిందే అనే లక్ష్యం ఉంది. ఎక్కువమందికి ఈ నెంబర్‌వన్ లక్ష్యం ఉంది.

రెండవ విశేషత - జన్మ తీసుకుంటూనే, వారసత్వాన్ని పొందుతూనే సేవ యొక్క ఉల్లాస, ఉల్లాసాలు స్వతహాగానే ఉంటున్నాయి. సేవలో లీనమవ్వటం ద్వారా సేవకి ప్రత్యక్షఫలంగా సంతోషం కూడా లభిస్తుంది మరియు సేవ ద్వారా విశేషబలం కూడా లభిస్తుంది, సేవలో బిజీగా ఉండటం వలన నిర్విఘ్నంగా అవ్వటంలో కూడా సహయోగం లభిస్తుంది. సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు స్వతహాగా ఉండటం, సమయం తీయటం మరియు తమ తనువు, మనస్సు, ధనాలను సఫలం చేసుకోవటం - ఈ విశేషత డ్రామానుసారం బాబా సహాయంగా లభించే ఉంది. మీ విశేషతలు ఏమిటో తెలుసు  కదా! ఈ విశేషతల ద్వారా స్వయం ఎంత ముందుకి వెళ్ళాలనుకుంటే అంత ముందుకు వెళ్ళగలరు. మేము వెనుక వచ్చాము అందువలన ముందుకు వెళ్ళలేకపోతున్నాము అనే నింద వేసే అవకాశం డ్రామానుసారం ఎవరికీ ఉండదు, డబల్ విదేశీ పిల్లలకు తమ విశేషతల యొక్క స్వర్ణిమ అవకాశం ఉంది. భారతవాసీయులకు కూడా తమ స్వర్ణిమ అవకాశం ఉంది. కానీ ఈరోజు డబల్‌విదేశీ పిల్లలను కలుసుకుంటున్నాను. డ్రామాలో విశేషంగా నిర్ణయం అయి ఉన్న కారణంగా చివర వచ్చిన ఏ ఆత్మ కూడా నిందించే అవకాశం లేదు. ఎందుకంటే డ్రామా యదార్ధంగా తయారై ఉంది. ఈ విశేషతలతో సదా తీవ్రవేగంతో ఎగురుతూ ఉండండి. అర్ధమైందా? స్పష్టం అయ్యిందా లేదా ఇప్పుడు కూడా ఏదైనా నింద ఉందా? దిల్ ఖుష్ మిఠాయి అయితే బాబాకి తినిపించారు ధృఢసంకల్పం చేసారు అంటే బాబాకి దిల్‌ఖుష్ మిఠాయి తినిపించారు. ఇది అవినాశి మిఠాయి. సదా పిల్లల నోరు కూడా మధురంగా ఉండాలి మరియు బాబా నోరు కూడా మధురంగానే ఉంటుంది. దిల్‌ఖుష్‌మిఠాయినే భోగ్ చేయండి ఇక ఏ భోగ్ చేయకండి. స్థూల భోగ్ అయితే ఏది కావాలంటే అది చేయండి కానీ మనస్సు యొక్క సంకల్పాల భోగ్‌లో మాత్రం సదా దిల్‌ఖుష్ మిఠాయినే భోగ్ చేయండి.

బాప్‌దాదా సదా చెప్తారు, ఉత్తరాలు వ్రాసినప్పుడు కూడా కేవలం రెండు అక్షరాల ఉత్తరం బాబాకి వ్రాయండి. ఆ రెండు మాటలు ఏవి? ఓ.కె. దీనికి ఇన్ని కాగితాలు పట్టవు, సిరా పట్టదు మరియు సమయం వ్యర్ధం అవ్వదు. పొదుపు అవుతాయి. ఓ.కె అంటే బాబా కూడా స్మృతి వస్తారు మరియు రాజ్యం కూడా స్మృతి వస్తుంది. ఓ (0) అని వ్రాసినప్పుడు బాబా చిత్రం తయారైపోతుంది కదా! మరియు కె అంటే కింగ్‌డమ్ (రాజ్యం). ఓ.కె అని వ్రాస్తే బాబా మరియు వారసత్వం రెండూ వచ్చేస్తాయి. ఉత్తరం తప్పకుండా వ్రాయండి కానీ రెండు మాటలలో వ్రాయండి. మిగిలిన మనస్సు యొక్క ఉత్సాహ, ఉల్లాసాలైతే బాబాకి తెలుసు. ప్రేమ పూర్వక మనస్సు యొక్క విషయాలు మనోభిరామునికి చేరిపోతాయి. ఈ ఉత్తరం వ్రాయటం అందరికీ వస్తుంది కదా? భాష తెలియని వారు కూడా వ్రాయగలరు. దీనిలో అందరి భాష కూడా ఒకటే. ఈ ఉత్తరం ఇష్టమే

Created by Universal Document Converter

కదా! మంచిది. ఈరోజు మొదటి గ్రూప్ యొక్క చివరి రోజు. సమస్యలన్నీ సమాప్తి అయిపోయాయి ఇక టోలీ తినటం మరియు తినిపించటం మిగిలింది. ఇక ఏమి ఉంది? ఇప్పుడు ఇతరులను ఇలా తయారుచేయాలి. సేవ అయితే చేయాలి కదా! కనుక నిర్విఘ్న సేవాధారిగా అవ్వండి.

సదా బాబా సమానంగా అవ్వాలనే ఉత్సాహ.ఉల్లాసాలతో ఎగిరేవారికి, సదా స్వయాన్ని పరిశీలించుకుని పరివర్తన చేసుకుని సంపూర్ణంగా అయ్యేవారికి, సదా సంకల్పం, మాట మరియు కర్మ మూడింటినీ శ్రేష్ఠంగా చేసుకునేవారికి, సదా స్వచ్ఛత ద్వారా శ్రేష్ఠతను ధారణ చేసేవారికి, ఇలా తీవ్రవేగంతో ఎగిరే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## హోలీ ఏవిధంగా జరుపుకోవాలి లేదా సదాకాలిక పరివర్తన ఏవిధంగా వస్తుంది? 3-3-88

రెండు రకాలైన మహారధి పిల్లలకు సదాకాలిక పరివర్తన అవ్వకపోవటానికి కారణాలు మరియు నివారణ యొక్క యుక్తులు చెప్తూ ఉన్నతమైన, పవిత్రమైన శివబాబా మాట్లాడుతున్నారు

ఈరోజు సర్వుల భాగ్యవిధాత బాబా తన హోలీహంసలతో జ్ఞానరత్నాల హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. జరుపుకోవటం అంటే కలుసుకోవటం. బాప్‌దాదా ప్రతి ఒక అతి స్నేహి, సహజయోగి, బాబా యొక్క కార్యంలో సదా సహయోగి, సదా పావనవృత్తితో, పావన దృష్టితో సృష్టిని పరివర్తన చేసే పవిత్ర పిల్లలను చూసి సదా హర్షిస్తున్నారు. ఈరోజుల్లో ప్రసిద్ధమైన మహాత్మలు కూడా పావనంగా అవుతారు కానీ శ్రేష్టాత్మలైన మీరు అతి పావనంగా అవుతున్నారు అంటే సంకల్పమాత్రంగా, స్వప్నమాత్రంగా కూడా అపవిత్రత అనేది వృత్తిని, దృష్టిని పావన స్థితి నుండి క్రిందికి తీసుకురాలేదు. ప్రతి సంకల్పం అంటే స్మృతి పావనంగా ఉన్న కారణంగా వృత్తి, దృష్టి స్వతహాగానే పావనం అవుతాయి. కేవలం మీరు పావనంగా అవ్వటమే కాదు కానీ ప్రకృతిని కూడా పావనంగా చేస్తున్నారు. ఇలా ప్రకృతిని పావనంగా చేస్తున్న కారణంగానే భవిష్యత్తులో అనేక జన్మలు శరీరం కూడ పావనమైనది లభిస్తుంది. ఇలా హోలీహంసలుగా లేదా సదా పావన సంకల్పధారి శ్రేష్టాత్మలుగా అవుతున్నారు. ఉన్నతోన్నతమైన బాబా ప్రతి విషయంలో శ్రేష్ఠజీవితం కలవారిగా తయారుచస్తున్నారు. మీ పవిత్రత కూడా ఉన్నతోన్నమైన పవిత్రత, సాధారణమైనది కాదు. సాధారణ పవిత్రాత్మలు, మహాన్ పవిత్రాత్మలైన మీ ముందు మీ పవిత్రత చాలా శ్రేష్ఠమైనది అని అంగీకరించి మనస్సుతో నమస్కరిస్తారు. ఈరోజుల్లో గృహస్థీలు తమని తాము అపవిత్రంగా భావిస్తున్న కారణంగా ఆ పవిత్రాత్మలను గొప్పవారిగా భావించి వారికి తల వంచుతారు కానీ ఆ మహానాత్మలుగా పిలవబడేవారు శ్రేష్ఠపావనాత్మలైన మీ ముందు మీ పవిత్రత మరియు మా పవిత్రతలో చాలా తేడా ఉంది అని అంగీకరిస్తారు.

ఈ హోలీ ఉత్సవం పావనాత్మలైన మీరు పావనంగా అయిన విధికి స్మృతిచిహ్నం. ఎందుకంటే నెంబర్‌వారీ పావనాత్మలైన మీరు స్మృతి యొక్క సంలగ్నత అనే అగ్ని ద్వారా సదాకాలికంగా అపవిత్రతను కాల్చేస్తున్నారు. అందువలనే మొదట కాల్చే (కామదహనం) హోలీ

Created by Universal Document Converter